సాక్షి
హైదరాబాద్

ఆదివారం । 27 । ఆగస్టు । 2023







రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు



ఓటెత్తాలని.. పరుగెత్తారు..



మాదాపూర్‌లోని హైటెక్స్‌లో శనివారం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ద్వారా ఆధారితమైన ఎన్‌ఎండీసీ హైదరాబాద్ మారథాన్– 12 ఎడిషన్ 5కే కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. ఓటు వేయడం మీ హక్కు మాత్రమే కాదు.. అది మీ బాధ్యత అని గుర్తు చేశారు. రన్‌లో సుమారు 6,500 మంది పాల్గొన్నారు. – మాదాపూర్

న్యూస్‌రీల్

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జీఎం తనిఖీలు



సాక్షి, సిటీబ్యూరో: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు.హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ (ఆర్ఆర్ఐ) వ్యవస్థను జనరల్ మేనేజర్ తనిఖీ చేశారు, రిలే గదిలోని భద్రత, సాంకేతిక వ్యవస్థల పని తీరును సమీక్షించారు. సిగ్నలింగ్ పరికరాలు, బాక్సులు, పాయింట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారులు భద్రతాపరమైన పని విధానంపై వివరించారు. అనంతరం ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. స్టేషన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై, అదనపు సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.

రైనోప్లాస్టీపై అంతర్జాతీయ వర్క్‌షాప్



బంజారాహిల్స్: ముఖ సౌందర్యం, శ్వాస పీల్చుకోవడంలో సమస్యలు, నాసికా శస్త్ర చికిత్సల వంటి ఆధునిక పరిశోధన ఫలితాలపై చర్చించడంతో పాటు యువ వైద్యులకు రైనోప్లాస్టి శస్త్ర చికిత్సలపై శిక్షణ ఇచ్చేందుకు 8వ అంతర్జాతీయ రైనోప్లాస్టీ వర్క్‌షాప్‌ను శనివారం బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి ఓపీ విభాగంలో ప్రారంభించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆస్పత్రి ఈఎన్‌టీ, ఫేషియల్ ప్లాస్టిక్ శస్త్ర చికిత్సల విభాగాధిపతి డాక్టర్ ఎన్. విష్ణుస్వరూప్‌రెడ్డి మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించే శస్త్రచికిత్సలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి యువ వైద్యులు తమ నైపుణ్యాన్ని మెరుగుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. వర్క్‌షాప్‌లో సుమారు 150 మంది ఈఎన్‌టీ డాక్టర్లు పాల్గొన్నారు.

జలమండలి ఆధ్వర్యంలో కోటి వృక్షార్చన



మొక్కలు నాటుతున్న దానకిశోర్

సాక్షి, సిటీబ్యూరో: భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా జలమండలి కోటి వృక్షార్చనకు శ్రీకారం చుట్టింది. జలమండలి ఎండీ దానకిశోర్ శనివారం హిమాయత్ సాగర్‌లోని జలమండలి గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతరిస్తున్న అటవీ జాతి మొక్కల్ని రక్షించడానికి మియావాకీ పద్ధతిలో వనాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోర్డు పరిధిలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో ఈడీ. డా. ఎం. సత్యనారాయణ, ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్ – 1 అజ్మీరా కృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవ నాయుడు, ఆపరేషన్స్ డైరెక్టర్ – 2 స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎవరు ఎటో..!

టికెట్లు రాకుంటే ఇతర పార్టీల్లోకి

- వేచి చూస్తున్న పలు పార్టీల నేతలు
- బీఆర్‌ఎస్‌కు కృష్ణ యాదవ్ రాజీనామా
- త్వరలో బీజేపీలో చేరే అవకాశం?



సాక్షి, సిటీబ్యూరో: వర్షాకాలంలో వానలు కురిసినట్లే ఎన్నికల సీజన్‌లో పార్టీల మార్పిడి అన్నది పరిపాటిగా మారింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు మూడు నెలల సమయం ఉండటంతో పొలిటికల్ సీజన్ మొదలైంది. నింగిలోని మేఘాలన్నీ వానలు కురవనట్లే పార్టీ అధిష్టానం ఇచ్చిన టికెట్ల హామీ నెరవేరక కొందరు, హామీ ఇవ్వకపోయినా ఆశతో ఎదురు చూసే కొందరు టికెట్ల తరుణాన పార్టీలు మారడం మామూలే. అన్ని పార్టీల్లోనూ సీట్ల పంపిణీ షురూ కాకపోవడంతో అదింకా ఊపందుకోలేదు. బీఆర్‌ఎస్ మాత్రమే అభ్యర్థుల జాబితా వెలువరించడంతో ప్రస్తుతం ఆ పార్టీ నుంచే అసంతృప్తి సెగలు కనిపిస్తున్నాయి. అంబర్‌పేట నియోజకవర్గం టికెట్ వస్తుందని ఆశించిన సి.కృష్ణయాదవ్.. అది లభించకపోవడంతో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఆత్మగౌరవం లేని పార్టీ అని, బీసీలకు వ్యతిరేక పార్టీ అని, తనకు అంబర్‌పేట టిక్కెట్ ఇస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ ఇవ్వలేదని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం గాంధీజయంతి నాడు బాపూఘాట్ నుంచి స్వయంగా కారులో తీసుకెళ్లిన సీఎం తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చినప్పటికీ ఎప్పటి వరకు ఎలాంటి పదవి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఆయన త్వరలోనే పార్టీ మారనున్నట్లు తెలుస్తోంది. బహుశా బీజేపీలోకి వెళ్లవచ్చనే అంచనాలున్నాయి. ఆ పార్టీ నుంచి ఆహ్వానం ఉన్నందునే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసినట్లు చెబుతున్నారు. బీజేపీ సైతం ఆయన కోరుకుంటున్న అంబర్‌పేట సీటు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. స్వయానా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పోటీ చేస్తారని భావిస్తున్న, గతంలో కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గమది. ఈ నేపథ్యంలో ఆయనకు ఎక్కడి నుంచి సీటివ్వనున్నారనేది ఆసక్తికరంగా మారింది.

ఊహాగానాలు ముమ్మరం..

కృష్ణయాదవ్ బాటలోనే మరికొందరు పార్టీని వీడతారనే ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే వాటికి సంబంధించి వారి నుంచి ఎలాంటి ప్రకటనలు వెలువడకపోవడంతో అవి కేవలం ఊహలకే పరిమితం కావచ్చుననే అభిప్రాయాలున్నాయి. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తనకు మల్కాజిగిరి టికెట్‌తో పాటు తన కొడుకు రోహిత్‌కు మెదక్ టికెట్ కావాలనడం.. ఆయన కొడుక్కి రాని నేపథ్యంలో ఆయన చేసిన సవాళ్లను చూసిన వారు పార్టీ మారగలరనే భావించినప్పటికీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వారం రోజుల్లో తన నిర్ణయం వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. టికెట్లు ఆశించి భంగపడిన వారిలో మహేశ్వరం నుంచి తీగల కృష్ణారెడ్డి, ఎల్‌బీనగర్ నుంచి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సైతం పార్టీ మారవచ్చని కొందరు అంచనా వేసినప్పటికీ, వారి నుంచి అలాంటి స్పందనేదీ లేదు. ఉప్పల్ సీటును ఆశించిన నగర మాజీ మేయర్ బొంతురామ్మోహన్ సైతం పార్టీ మారుతున్నారనే ప్రచారం జరిగినా దాన్ని ఖండించిన ఆయన.. ఎప్పటికీ బీఆర్‌ఎస్‌ను వీడనని పేర్కొన్నారు.

త్వరలో ఇతర పార్టీల్లో..

ప్రస్తుతానికి బీఆర్‌ఎస్ మాత్రమే అభ్యర్థుల్ని ప్రకటించినందున ఆ పార్టీ నేతల గురించే ఊహాగానాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు ఇంకా టికెట్ల పంపిణీ ప్రారంభించకపోవడంతో ఆ పార్టీల్లో అసమ్మతులు, అసంతృప్తులు కనిపించడం లేదు. కాంగ్రెస్‌లో ఒకే నియోజకవర్గానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకున్నందున.. టిక్కెట్లు రాని వారి అసమ్మతి టికెట్ల పంపిణీ తర్వాత వెల్లడి కానుంది. అలాగే బీజేపీలోనూ టికెట్ల పంపిణీ తర్వాతే అసంతృప్తులుంటే బయటికొస్తారని చెబుతున్నారు. టిక్కెట్ల పంపిణీ తర్వాత ఆయారామ్, గయారామ్‌ల సీజన్ మొదలవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

సారూ.. మాకు ఇల్లొచ్చిందా?

సికింద్రాబాద్‌కు చెందిన మణెమ్మ నాలుగేళ్ల క్రితం మీ సేవలో డబుల్ బెడ్రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంది. రెండు నెలల క్రితం ఇద్దరు ప్రభుత్వ సిబ్బంది వచ్చి విచారణ జరిపారు. అన్ని వివరాలు అడగటంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ ప్రతులను తీసుకున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల డ్రా ఉందని తెలుసుకున్న మణెమ్మ కలెక్టరేట్‌కు వెళ్లింది. అక్కడి ప్రాంగణంలో కనిపించిన వారికి మీ సేవ రసీదు చూపిస్తూ.. నాకు ఇల్లొచ్చిందా సారూ..? జర సూడండి అంటూ వేడుకోవడం కనిపించింది. ఇలా మణెమ్మ ఒక్కతే కాదు.. గత మూడు రోజులుగా కలెక్టరేట్‌కు వస్తున్న ఎంతో మంది పేదలది ఇదే గోస.

- డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ఉరుకులు పరుగులు
- మీ సేవ రసీదులతో కలెక్టర్ కార్యాలయానికి క్యూ
- ఫోన్‌కు సమాచారం వస్తుందంటూ సమాధానం
- నిరాశకు గురవుతున్న దరఖాస్తుదారులు

సాక్షి,సిటీబ్యూరో: నగరంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కావడంతో పేదవాళ్లు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. గత మూడు రోజులుగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టరేట్‌లకు దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు. రెండు రోజుల క్రితం ఆన్‌లైన్ పద్ధతిలో మొదటి విడతగా నియోజకవర్గానికి 500 చొప్పున లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కావడంతో నిరుపేదల్లో ఆందోళన మొదలైంది. మీ సేవ రసీదులతో కలెక్టరేట్‌కు చేరుకొని హౌసింగ్ విభాగంలో ఎంపికైన జాబితాలో తమ పేరు ఉందో లేదో అని ఆరా తీస్తున్నారు. అక్కడి సిబ్బంది మాత్రం ఇళ్లు మంజూరైతే ఫోన్‌కు సమాచారం(ఎస్‌ఎంఎస్) వస్తోందని సమాధానం ఇస్తున్నారు. వాస్తవంగా ఆన్‌లైన్ ద్వారా లబ్ధిదారులు ఎంపిక పూర్తయినా.. ఇంకా ఫోన్‌లకు సమాచార ప్రక్రియ ప్రారంభంకానట్లు తెలుస్తోంది.. ఇది తెలియక దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే నెల 2 నుంచి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది.

మొదటి విడతలో 12 వేల ఇళ్లు

గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాలకు కలిపి మొదటి విడతగా మొత్తం 12 వేల మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. ఏడు లక్షలపైగా దరఖాస్తులు ఉండగా క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం మూడున్నర లక్షల వరకు కుటుంబాలు అర్హత సాధించినట్లు తెలుస్తోంది. వాటిలో విడతల వారీగా ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు. మొదటి విడత కింద గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజవర్గాలకు కలిపి 7,500, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని నాలుగు అర్బన్ నియోజకవర్గాలకు కలిపి రెండు వేలు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని అయిదు అర్బన్ నియోజవర్గాలకు 2,500 మంది లబ్ధిదారులను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేశారు. మిగతా వారికి సైతం విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామని ప్రజాప్రతినిధులు స్పష్టం చేస్తున్నా.. దరఖాస్తుదారుల్లో మాత్రం ఆందోళన తొలగటంలేదు.

'4–ఈ'లతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ: సీవీ ఆనంద్



సాక్షి, సిటీబ్యూరో: ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎనేబుల్‌మెంట్ (4–ఈ)లతో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరిస్తూ.. వాహనాల సగటు వేగాన్ని పెంచాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ సూచించారు. ట్రాఫిక్ డ్యూటీ ప్రతి పౌరుడి జీవితాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందని, అందుకే చురుగ్గా, సమయస్ఫూర్తితో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఆయన అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. నగరంలోని ప్రతి ట్రాఫిక్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)లు తమ ఠాణా పరిధిలో ఒక మోడల్ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అన్ని ట్రాఫిక్ స్టేషన్లలో డబ్లింగ్ క్రేన్‌లు, ఆపరేషన్ రోప్ (ఆబ్స్ట్రక్టివ్ పార్కింగ్ అండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ రిమూవల్)లను అమలు చేయాలని సూచించారు. రివర్సబుల్ లైన్స్, యూటర్న్‌లు, క్లోజర్స్ వంటి ఇంజినీరింగ్ అంశాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో అధికారులు విశ్లేషణ, వ్యూహాత్మకంగా పనిచేయాలని చెప్పారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలన్నారు.

ఓయూ మాజీ వీసీ నవనీతరావు కన్నుమూత



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ మాజీ వీసీ ప్రొ.నవనీతరావు (95) శుక్రవారం రాత్రి బంజారాహిల్స్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఆయన ఓయూ కెమిస్ట్రీ విభాగంలో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేసి 1970లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరారు. బోధన, పరిశోధనలో ప్రతిభను చాటుతూ 220 పరిశోధన వ్యాసాలను, 5 పుస్తకాలు రాశారు. ఆయన పర్యవేక్షణలో 24 మంది పరిశోధన విద్యార్థులు పీహెచ్‌డీ పూర్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 160 పరిశోధన వ్యాసాలను సమర్పించారు. ఓయూ కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులుగా వివిధ పాలన పదవులు చేపట్టిన ప్రొ.నవనీతరావు.. యంగ్ సైంటిస్ట్ అవార్డులతో పాటు ఇతర అనేక అవార్డులను అందుకున్నారు.

వైస్ చాన్స్‌లర్‌గా రెండు పర్యాయాలు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓయూకు రెండు పర్యాయాలు (1985–1991) ఆరు సంవత్సరాలుగా వైస్ చాన్స్‌లర్‌గా పదవిలో కొనసాగిన ఘనత ప్రొ.నవనీతరావుకు దక్కింది. ఏపీ మాజీ సీఎం దివంగత ఎన్‌టీఆర్ హయాంలో వీసీగా నియమితులైన ఆయన ఓయూలో అనేక సంస్కరణలు చేపట్టారు. ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ శనివారం బంజారాహిల్స్‌లోని నవనీతరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు.

పనులు సత్వరమే పూర్తి చేయండి: కలెక్టర్

సాక్షి, సిటీబ్యూరో: మన బస్తీ.. మన బడి పనులను సత్వరమే పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం మనబస్తీ– మనబడి పనుల పురోగతిపై ముస్తాయిద్ పురా బాలుర ఉన్నత పాఠశాల, నాంపల్లి, బజార్ ఘాట్‌లోని ఉన్నత పాఠశాల (తెలుగు)లను సందర్శించారు. పాఠశాలను అందంగా తీర్చిదిద్ది మొక్కలను పెంచితే మోడల్ పాఠశాలలుగా తయారవుతాయని సూచించారు. ఇంజినీరింగ్ సిబ్బందికి, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జియాగూడ ఉప్పర్‌బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈఓ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

పచ్చని శోభ

మహా నగరానికి ఆకుపచ్చ హారం

- ఆ దిశగా హెచ్‌ఎండీఏ కార్యాచరణ
- కోటి వృక్షార్చనలో 4.13 లక్షల మొక్కల పంపిణీ
- ఇప్పటికే జాతీయ రహదారులు, ఔటర్ మార్గంలో భారీగా గ్రీనరీ
- అందమైన ఉద్యానవనాలుగా అర్బన్ ఫారెస్టులు

సాక్షి, సిటీబ్యూరో: మహా నగరం ఆకుపచ్చ అందాలతో శోభిల్లుతోంది. సిటీ చుట్టూ పరుచుకున్న పచ్చల హారాలు కనువిందు చేస్తున్నాయి. విస్తరిస్తున్న మహా నగర అవసరాలకు అనుగుణంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేసేందుకు హెచ్‌ఎండీఏ కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే జాతీయ రహదారులు, 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు మార్గంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధి చేశారు. తాజాగా కోటి వృక్షార్చనలో భాగంగా శనివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో 4.13 లక్షల మొక్కలను పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల్లో హెచ్‌ఎండీఏ సెక్రటరీ చంద్రయ్య, ఇతర ఉన్నతాధికారులు మొక్కలు నాటారు

- తెల్లాపూర్, జవహర్‌నగర్, రంగధాముని చెరువు, పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు, తుక్కుగూడ ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు, రాజేంద్రనగర్, తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టారు. ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు మార్గంలోనే సుమారు 126 కిలోమీటర్ల వరకు ఈ కార్యక్రమాన్ని కొనగించారు. విస్తరిస్తున్న మహానగర అవసరాలకు అనుగుణంగా హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలోని అర్బన్ ఫారెస్ట్ విభాగం నాలుగైదేళ్లుగా పెద్ద ఎత్తున పచ్చదనం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగానే శనివారం నాటి కోటి వృక్షార్చనను విజయవంతం చేసేందుకు 4.13 లక్షల వరకు మొక్కలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

రహదారుల వెంట పచ్చదనం పరుగులు..

- పచ్చదనం విస్తరణలో భాగంగా నగరానికి నలువైపులా ఉన్న జాతీయ రహదారులకు రెండువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటి అభివృద్ధి చేశారు. వరంగల్ జాతీయ రహదారిపై ఘట్‌కేసర్ నుంచి రాయగిరి వరకు గతంలో నేషనల్ హైవే సెంట్రల్ మిడెన్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ పనులను రూ.5.5 కోట్ల అంచనాలతో, 30 కిలోమీటర్ల పొడవున పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో ఆకుపచ్చ అందాలతో కనువిందు చేస్తోంది. మరో రూ.5 కోట్లతో ఈ గ్రీనరీని పెంబర్తి వరకు పొడిగించారు. 158 కిలోమీటర్ల ఔటర్‌రింగు రోడ్డు మార్గంలో హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ విభాగం పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది.
- ఔటర్‌ను ఐఆర్‌బీ సంస్థకు లీజుకు ఇచ్చినప్పటికీ పచ్చదనం నిర్వహణ, విస్తరణ, అభివృద్ధి మాత్రం హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలోని హెచ్‌జీసీఎల్ నిర్వహిస్తోంది. మరోవైపు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతంలోని కొద్ది భాగాన్ని అర్బన్ ఫారెస్ట్ పార్కులుగా అభివృద్ధి చేశారు. ఇందుకోసం 109 అర్బన్ ఫారెస్ట్ బ్లాకులను ఎంపిక చేసి అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ప్రతి అర్బన్ ఫారెస్ట్ పార్కులో తప్పనిసరిగా ప్రవేశ ద్వారం, నడక దారి, వ్యూ పాయింట్ ఉండేలా ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆట స్థలం, యోగా షెడ్, సైక్లింగ్, వనదర్శిని కేంద్రం లాంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిచ్చారు. వందశాతం చిక్కటి అడవి పెరిగేలా, స్థానిక స్థలం, మట్టి స్వభావం, వాతావరణ పరిస్థితి ఆధారంగా పెరిగే మొక్కలను మాత్రమే నాటి విస్తరించారు.



మొక్కలు నాటుతున్న హెచ్‌ఎండీఏ సిబ్బంది

వేగంగా విస్తరణ..

కొంతకాలంగా పచ్చదనం అభివృద్ధికి హెచ్‌ఎండీఏతో పాటు అటవీశాఖ, వివిధ ప్రభుత్వ విభాగాలు చేపట్టిన చర్యల వల్ల హైదరాబాద్ నగరంలో ఫారెస్ట్ కవరేజ్ 80 చదరపు కిలోమీటర్లకు పైగా అభివృద్ధి చెందినట్లు అంచనా.తద్వారా పర్ క్యాపిటా ఫారెస్ట్ కవర్ 4.3 నుంచి 8.2 చదరపు మీటర్లకు పెరిగింది. ఇది 147 శాతానికి పైగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే కారిడార్, సర్వీస్ రోడ్ల వెంబడి పచ్చదన అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్కులు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించే అర్బన్ లంగ్స్ స్పేసెస్‌గా మారుతున్నాయి.

మందు కొట్టి.. కారుతో ఢీకొట్టి..

మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన సీఐ

రసూల్‌పురా:

- కూరగాయల వ్యాన్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

కమాండ్ కంట్రోల్ విభాగంలో సీఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ మద్యం మత్తులో కారు నడిపి కూరగాయల వ్యాన్‌ను ఢీకొట్టడంతో వ్యాన్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన బొల్లారం పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక సీఐ శ్రీనివాస్ చెప్పిన వివరాల ప్రకారం .. పోలీసు శాఖ కమాండ్ కంట్రోల్‌లో శ్రీనివాస్ సీఐగా పనిచేస్తున్నారు. శనివారం తెల్లవారు జామున రాజీవ్ రహదారిపై బోయినపల్లి మార్కెట్‌కు వెళ్తున్న కూరగాయల వ్యాన్‌ను ఆయన మద్యం మత్తులో కారు నడుపుతూ ఢీకొట్టాడు. ఈ ఘటనలో వ్యాన్ డ్రైవర్ శ్రీధర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం పోలీసులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సీఐ శ్రీనివాస్‌కు పోలీసులు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా 210 వచ్చినట్లు సమాచారం. మద్యం మత్తులోనే ఈ ఘటన జరిగిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం సీఐ శ్రీనివాస్ తెలిపారు.



ఘటనా స్థలిలో కారుతో సీఐ శ్రీనివాస్

'తప్పు'ను ఆసరాగా చేసుకుని వేధింపులు?

- యువతిపై చేయి చేసుకున్న ఎస్‌ఐ
- ఓ ఆసుపత్రిలో రూ.11 లక్షల 70 వేలు మాయమైనట్లు కేసు నమోదు
- దీనిలో సూత్రధారుల్ని పక్కకు తప్పించి పాత్రధారిపై నెపం

హిమాయత్‌నగర్: ఓ ఆసుపత్రిలోని ఫార్మసీలో వచ్చిన షార్టేజ్ అమౌంట్‌పై నారాయణగూడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో ఓ యువతి పలుమార్లు క్యాష్ కౌంటర్‌లో నుంచి డబ్బు తీయడంతో ఆ యువతిపై కేసు నమోదు చేసిన పోలీసులు కొద్దిరోజులుగా ఉదయం నుంచి రాత్రి వరకు యువతిని విచారిస్తున్నారు. సీనియర్ ఫార్మసిస్టులు క్యాష్ కౌంటర్‌లో పక్కకు పెట్టిన డబ్బులు తీసుకురమ్మంటే తీసుకుని వాళ్లకు ఇచ్చానే తప్ప..తానేమీ దొంగతనం చేయలేదని చెప్పినా పోలీసులు పట్టించుకోవడం లేదని బాధిత యువతి ఆవేదన వ్యక్తం చేస్తుంది. మొత్తం డబ్బు ఇస్తే మేమే సెటిల్ చేసి ఇంటికి పంపుతామంటూ చెప్పడమే కాక..మొత్తం డబ్బు తీసుకున్నట్లు ఒప్పుకోవాల్సిందేనంటూ సంబంధిత ఎస్‌ఐ యువతిపై చేయిచేసుకోవడం చర్చకు దారితీసింది.

అసలేం జరిగిందంటే?

తమ ఆసుపత్రిలోని ఫార్మసీలో మూడు నెలల వ్యవధిలో రూ.11 లక్షల 78 వేలు మనీ షార్టేజ్ వచ్చిందని, తాము సీసీ ఫుటేజీలు పరిశీలించగా పెరక నందిని అనే యువతి పలుమార్లు క్యాష్‌కౌంటర్ నుంచి డబ్బు తీసినట్లు గుర్తించినట్లు నారాయణగూడలోని శ్వాస ఆసుపత్రి యాజమాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు నందినిని అదుపులోకి తీసుకుని విచారించగా.. సీనియర్ ఫార్మసిస్టులైన దినేష్, కరుణాకర్‌లు తన చేతికి రూ.5 లక్షలు ఇచ్చినట్లు చెప్పింది. ఆ మొత్తం డబ్బు తన వద్దనే ఇప్పటికీ ఉంచినట్లు పోలీసులకు తెలిపింది. అయితే ఆసుపత్రిలో రూ.11 లక్షల 78 వేలు షార్టేజ్ ఉంది. ఇది మొత్తం ఇస్తే నిన్ను వదిలేస్తాం లేదా జైలుకు పంపుతానంటూ ఓ ఎస్‌ఐ నందిని పట్ల దురుసుగా ప్రవర్తించాడు. 'తనకు వారు టిప్స్ రూపంగా, ఫ్రీగా ఇవ్వాల్సిన శాంపిల్ మెడిసిన్‌ను రోగులకు విక్రయించగా వచ్చిన డబ్బును ముగ్గురం పంచుకుంటున్నట్లు చెప్పి ఇచ్చారు. అందుకే తాను వారివద్ద నుంచి రూ.5 లక్షలు తీసుకున్నాను. అంతే తప్ప నేను దొంగతనం చేయలేదు' అని యువతి ఎస్‌ఐకు చెప్పింది. దీనిపై సదరు ఎస్‌ఐ ఏమాత్రం వినకుండా మహిళా కానిస్టేబుల్ ఎదుటనే తన చెంప మీద కొట్టినట్లు బాధిత యువతి 'సాక్షి'కి తెలిపింది. తన స్నేహితుడు సందీప్‌ను సైతం ఎస్ బెదిరించి రూ.60 వేలు తీసుకున్నట్లు యువతి ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే నిన్ను కూడా జైలుకు పంపుతానని సందీప్‌ను కూడా బెదిరించినట్లు తెలిపింది. దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది.

ఏఐవైఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

హిమాయత్‌నగర్: తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ 'బీఆర్‌ఎస్ హఠావో తెలంగాణ బచావో' అనే నినాదంతో తాము రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టి యువతను మేల్కొలుపుతామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధరేంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రీ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నెర్లకంటి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, లింగం రవి, కార్యవర్గ సభ్యులు బిజ్జ శ్రీనివాసులు, మొగిలి లక్ష్మణ్, టి.సత్య ప్రసాద్, మానస్ కుమార్, కిషోర్, ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఇంటింటికి ఇంటర్నెట్ సర్వీస్

ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి

లక్డీకాపూల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటింటికీ ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తున్నామని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ హైటెక్స్‌లో సీఎస్సీ గ్రూప్ ఆధ్వర్యంలో 'సీఎస్సీ ఎక్స్‌పో-2023' ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ..కేబుల్ నెట్ రంగంలో వస్తున్న ఆధునిక పరికరాలు, వాటిని ఉపయోగించే విధానంపై ఆపరేటర్లకు అవగాహన కల్పించేందుకు సీఎస్సీ ఎక్స్‌పో దోహదపడుతుందన్నారు. కేబుల్ ఇండస్ట్రీలో ఉన్నవాళ్లందరికి కూడా సాంకేతికతపరంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా కేబుల్ ఆపరేటర్లు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవటానికి ఈ ఎక్స్‌పో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాలకనుగుణంగా ఇంటింటికీ ఇంటర్నెట్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఓఎల్‌టీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కేబుల్ ఆపరేటర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటర్నెట్ అందించాలన్నారు. ఈ క్రమంలో ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ సంస్థ అతి తక్కువ ధరలకు ట్రిపుల్ ప్లే, ఇంటర్నెట్ సర్వీస్‌ను అందిస్తుందన్నారు. ఇందులో ఏపీ కేబుల్ ఆపరేటర్లు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రూ.190కు ఇంటర్నెట్ సర్వీసులు అందిస్తున్నామని..దీనికి అనూహ్య స్పందన వస్తుందన్నారు.



ఎక్స్‌పోను సందర్శించిన గౌతమ్‌రెడ్డి

ప్రపంచ విద్యాసంస్థలతో ఒప్పందాలు జరగాలి

సింబయాసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయ ప్రొ.ఛాన్సలర్ విద్యా యెరవ్‌దేకర్



బంజారాహిల్స్: భారతీయ విద్యార్థులు పేరొందిన అంతర్జాతీయ సంస్థల్లో అభ్యసించిన వారితో పోటీ పడాలంటే ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు చేసుకోవాల్సిన అవసరం ఉందని సింబయాసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయ ప్రొ ఛాన్సలర్, ప్రిన్సిపల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యా యెరవ్‌దేకర్ అభిప్రాయపడ్డారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 42వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సదస్సులో 'అంతర్జాతీయాకరణలో ఉన్నత విద్య-అంశాలు, సవాళ్లు' అనే అంశంపై ఆమె ప్రసంగించారు. భారతదేశం బలమైన, సంపన్నమైన ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విద్యాపరమైన నైపుణ్యానికి గుర్తింపు తెచ్చేలా పురోగతిలో పయనిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. జాతీయ విద్యా విధానం రానున్న రోజుల్లో భారతీయ ఉన్నత విద్యా ముఖచిత్రాన్ని మార్చనుందని, ఇది భారత దేశ విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలను మెరుగు పర్చనుందని చెప్పారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కే.సీతా రామారావు, విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎ.వి.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు విశ్వవిద్యాలయ 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

ఆసుపత్రుల నిర్వహణ సమస్యలకు టెక్నాలజీతో పరిష్కారం...



సాక్షి, సిటీబ్యూరో: ఆసుపత్రుల నిర్వహణలో ఎదుర య్యే కొత్త కొత్త సవాళ్లను టెక్నాలజీ ద్వారా మాత్ర మే అధిగమించగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ (ఆహా) ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య రంగంలో ఎదురవు తున్న సవాళ్లు, వాటిని అధిగమించడంలో యాజమాన్యం, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై హైటెక్‌సిటీ సమీపంలోని యశోదా ఆసుపత్రిలో శనివారం జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఆసుపత్రుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని వైద్య రంగ ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సదస్సును ఆహా అధ్యక్షుడు, నిమ్స్‌లైజాన్ అధికారి డా.మార్త రమేష్, యశోదా ఆసుపత్రి డైరెక్టర్ డా.లింగయ్యలు ప్రారంభించగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఓఎస్డీ డా.గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భారతీయ విద్యార్థులకు యూకేలో అధిక అవకాశాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గారెత్ విన్ ఓవెన్, మిథాలీ రాజ్

రాంగోపాల్‌పేట్: భారతీయ విద్యార్థులకు యూకేలో ఉన్నత విద్యనభ్యసించేందుకు అధిక అవకాశాలున్నాయని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. శనివారం సాయంత్రం సికింద్రాబాద్ ఎస్వీఐటీ ఆడిటోరియంలో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో 'అచీవర్స్ డైలాగ్స్' పేరుతో యూకే వెళ్లే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే టాప్ టెన్ యూనివర్సిటీలు యూకేలో ఉన్నాయని చెప్పారు. అలాగే నేటి విద్యా విధానానికి అనుగుణంగా అధునాతన కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. భారత దేశం నుంచి ప్రతి ఏడాది లక్షన్నర మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం యూకే వెళుతున్నారని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు. యూకేలో నాణ్యమైన విద్యతో పాటు విస్తతమైన ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీ రాజ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. క్రీడల్లో తాను కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎలా చేరుకున్నది వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్



■ వినయ్‌గ్రూప్ రియల్ఎస్టేట్ మీకు గ్రేటర్Hyd పరిధిలో అప్రూవ్డ్ & డెవలప్‌మెంట్ స్థలాలను బిల్డర్స్‌కు చూపించబడును. కావల్సిన బిల్డర్స్ సంప్ర: 8121109109. & ఖాళీ ప్లాట్స్, ఇళ్ళు, ప్లాట్స్ చూపించబడును. [H-788406]

■ ఈదుల నాగులపల్లి, "గౌతమి నగర్" ప్లాట్లు, వట్టినాగులపల్లి, "శంకర్ హిల్స్" ప్లాట్లు పటాన్ చెరు దగ్గర ఐలాపురం "రాజగోపాల్ నగర్" ప్లాట్లు కావలెను. రమేష్, ఫోన్ : 9866928587 [H-189571]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKCరోడ్,భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, బాష్యం, జనచైతన్య మరియు అన్ని వెంచర్ ప్లాట్లు అమ్మదలచినవారు. 9948779955 [G-7353]

BUILDING & CONSTRUCTIONS

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft. (1500-1800) గుడ్ క్వాలిటి మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [HA-788354]

COMMERCIAL

■ **Commercial Plot North/East Corner** Shankarpally 100Feet Main Road 1165 Sqyrds Offer Price 35000/- per Sqyrd Only. Ph: 8886997969 [H-189284]

■ **Commercial Space for Sale 1600 Sft. & 655 Sft. on 3rd Floor, Vidya Nagar, OU Road, Ph: 8008472584.** [H-189408]

■ **Financial Dist 25,000 Sft Leased Space For Sale 6% Return A Grade Building Fully Furnished Must See! Loan Available Value for Money. Call : 9966557533.** [H-788576]

FLAT FOR SALE

■ మహేశ్వరం దగ్గర శ్రీశైలం హైవే రోడ్డు ఆనుకొని అమెజాన్, విప్రో, మలబార్ గోల్డ్ కంపెనీ దగ్గరలో 183 Sq.yds విల్లాస్ అమ్మబడును. ఫోన్ : 98857 88083 [V-2102]

■ **@ Shamshabad Flat For Sale Just** 250 Mtrs. Near Umdanagar Rly. Station, 2 BHK, 1200 sft. 3rd Floor with car parking 24 hrs water supply, Lift, fully ventilated Assessment clear title eligible for loan, Price 35 Lakhs Contact 8790077515. [H-788663]

■ **Sai Nagar, Kushaiguda, 2BHK, 1098SFT with Lift Parking & good Ventilation 1st Flr. Fully Furnished. Ph : 9398380421.** [HA-94745]

■ **Sale Luxury Apartments 2.5 BHK (1450sft), 3BHK (1575sft), Srinivas Colony, Kukatpally, Ready to move in. Ph. 8247714102.** [H-189580]

■ **Boduppal Brundavan Colony 2BHK Flat, With Club Boards 1073 Sft West Face, Car Parking and Lift, 100% Vasthu, Cont: 9246182651** [H-788942]

■ **PROPERTY GOOGLER, At Gandimy-** samma, Hi-Rise Gated 2 & 3 BHK, 80 % Loan, With RERA, 50 + Amenities, @ 4999*/- . Ph 08069262089, 888 666 7778. [HA-466]



■ **Ameerpet, Yellareddyguda, 1060Sft North Facing, 2BHK, 5th Floor, 2 Wheeler Parking, Contact : 9246576041** [H-189407]

■ **Luxurious 4 BHK (2705 Sft) Flats** (1 Flat / Floor) 5 Floors @ Rukmini Enclave, Sundaram Colony, Near to Suchitra & Kompally, Ready to Occupy. Rs. 5,500/- per Sft. 6 Lakhs Amenities, Ph: 9949077488 [HA-94568]

HOUSE FOR SALE

■ వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ వెస్ట్ 270 గజాలు, న్యూ డుప్లెక్స్ హౌస్, G+2, 4800 Sft. 3.4Cr. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626. [HA-1730]

■ **600 Sq. Yds at MAK BTR Villa For Sale Near to Airport, TCS Contact : 9848808043.** [H-189413]

■ **Shankarpalli Villa Type Ind House** 3 Floors, Each Flr. 2 BHK N/E Plot 144 Sq Yrds, 3700 Sft HMDA, Bank Loan 1.8Cr. Neg. Ph: 9032001011. [H-189249]

■ **Brand New Independent House, G+2 100 Sqyards, East Facing. @ Old Bowenpally, Near MMR Garden. Poss. in Dec 23 , Ph:9030169848.** [H-189581]

■ **Indp House G+1, E/F, 150 Sq.yds,** 14 yrs Old With Bank Loan, Rents 24000 per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499. [H-189410]

LAND FOR SALE

■ Rs. 6 వేలు గజం 400 గజాల ప్లాటు అమ్మబడును @ మన్‌సాన్‌పల్లి క్రాస్ రోడ్‌కు & ఇండ్లకు దగ్గర ఔటర్ రింగ్‌రోడ్ నుండి 10ని॥లు DTCP ఫైనల్ అప్రూవల్. ఫోన్ : 9966521191. [H-788351]

■ AP లోని NTR జిల్లాలో నూజివీడుకు దగ్గరలో ఉన్న 3, 5, 15, 22, 40, 60, 100 ఎకరముల మామిడి తోటలు అమ్మకమునకు కలవు. ఫోన్ : 9949144678, 7569630999 [HA-559]

■ **2500 Square Yard R. One Zone,** In Shankarpally Town Opp PVR Apartments 40 Feet Road, Per Square Yard 62000 Ph: 9347768712, 8008007786. [HA-94472]

LEASE / INDUSTRY SHED

■ **10500/5500 Sft. Shed Lease. Industry /** Godown/Where House. 98.0 HP Power. Staff Rooms, Pati Main Road, Patancheruu, Close to the Ring Road. Ph: 9848923151 [H-189577]



WANTED LEASE / RENT

■ ప్రముఖ విద్యాసంస్థకు హైదరాబాద్ పట్టణంలో కొంపల్లి, మెహిదీపట్నం, ఉప్పల్, హిమాయత్‌నగర్, మియాపూర్ పరిసర ప్రాంతాలలో స్కూల్ బిల్డింగ్ లీజుకు కావలెను. లేదా రన్నింగ్‌లో ఉన్న స్కూలు అద్దెకు లేదా స్కూలు అమ్మదలచినవారు సంప్రదించండి. సెల్: 9019098839, 9295003222 [G-4588]

PLOT FOR SALE

■ 605 గు॥ల ప్లాట్ 4 లక్షలు, ఆఫర్ ధర రిజి. రూ. 12K Extra. శ్రీ గంధం చెట్లతో ప్లాట్. 12సం॥లలో కోటికి పైన ఆదాయం, Kangti, నారాయణఖేడ్, ఫోన్ : 9182970057 [HA-781272]

■ గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8016]

■ 5లక్షలు విలువగల 605 గ॥ ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు మా॥ 50 శ్రీ గంధం మొక్కలతో నారాయణఖేడ్, ముంబయి హైవే ఫేసింగ్ DTCP ప్లాట్స్ గజం: 11111/- మాత్రమే. ఫోన్ : 9849768476 [H-189285]

■ **Badangpet Near BDL Colony, Sainagar Colony, Phase-2, S/F, Open Plot 177 Sq.yds. 9182475321, 9885063360.** [H-189412]

■ **Fortune Butterfly City Kadthal &** Amangal near Mucherla Pharma City DTCP, RERA Open plots bank loan avail s/y 6500, 12500 ✆ 9618282731 [B-190745]

■ **Farm Plots Sale @balanagar,** Bangalore highway 302, 605 sq.yds price @3500/- Residential zone DTCP norms With plantation, Ph:7095112131 [HA-30322]

■ **Open PLOT for Sale At Old Alwal Ramalayam Temple Back side 90Sq yds,north facing.Rs.35L Negotiable Contact: 9912948787** [H-788664]

■ **200 Sq.yards Plot, West Facing Near Kiran International School, Boduppal For Sale. Full LRS Paid, Ph: 9032289239, 8121271026** [HA-11733]

PROPERTY FOR SALE

■ బేగంబజార్ మెయిన్ రోడ్ గోషా మహల్ లో 2 షాపులు; KPHB లో 2 ఫ్లాట్స్, ఒక ఫ్లాట్ (123 చ.గ.); మదీనగూడలో ఒక ఫ్లాట్ (300 చ.గ.); పటాన్‌చెరులో ఒక విల్లా ప్రభుత్వరంగ బ్యాంక్ ద్వారా వేలం. సం. 7366223173 & 9440201771. [HA-10955]

RENT

■ **Commercial Rental: 5 Cloud Kitchens** of 350Sq.Ft @ Masab Tank, Main Road, easy access to Swiggy/ Zomato, # 9182559677, 9885271600 [H-781260]

■ **To-Let of Sharing Office with Furniture Near Madhuranagar Metro Station. Ph: 9100006812.** [H-11747]

VILLAS FOR SALE

■ **New-age design premium Villas for Sale in Raviryala for just Rs. 1.80 Crores. Contact : +91 7353585358 Sark Projects** [HA-94703]



■ శ్రీ రామ్ గోల్డ్ మీ బంగారం తాకట్టులో ఉందా? వడ్డీ చెల్లించ లేకపోతున్నారా? తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ :9133214214 [H-788622]

ASTROLOGY



■ **SRI Agastya Mahashiva Sukshma** Nadi, here you can get your Thumb Finger Prints for Future Benefits & Solution for All Problems in Life. Ph: 9032360850 [HA-189324]

BUSINESS SERVICE



■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును **Ph: 9100329739** [H-788740]

■ తెలంగాణ గోల్డ్ బయ్యర్స్: తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని విడిపించాలనుకుంటున్నారా? మీ బంగారాన్ని అమ్మాలనుకుంటున్నారా? తక్షణమే నగదు. సంప్ర: ఫోన్ : 9000030022 [H-788405]

BUSINESS OFFER

■ బ్రాయిలర్ కోళ్ళు & నాటు కోళ్ళ పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9381867282 [HA-13613]

■ వెల్లుల్లి పొట్టు తీసే మిషనరీస్ అమ్మబడును. (Peeled Garlic Missionaries for Sale) సంప్ర: 9396325247 [HA-14704]

■ ప్రతివ్యాపారవేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు బ్రాండ్ పొందడానికి అనుకూలమైన అతి పెద్ద ప్లాట్ ఫారమ్ కొరకు సంప్ర. ఫోన్ : 8143614379. [HA-796936]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి ఫోన్ : 9000543747 [HA-11731]

■ అర్జెంట్ రన్నింగ్‌లో ఉన్న బిజినెస్ కోసం జెన్యూన్ ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్ కావలెను. సంప్ర: 9603232008 [H-189474]

■ **Small Investment Big Profit ! in Real Estate Venture. Assured Returns in Short Term. Interested Call : 8309610166.** [HA-11745]

■ **Running Burger Store for sale @kondapur, 10 years old, Daily Sale 25 k, Contact : 9959998092** [WB-22748]

CHITS & DEPOSITS

■ కమర్షియల్ ప్రాపర్టీలో 36లక్షల పెట్టుబడితో 54,000/-Pm తక్షణ రాబడి ప్రారంభమవుతుంది ఉచిత నిర్వహణతో 9% to 20% & కపిల్ చిట్స్‌లో 1Lkh to 1Cr. వరకు చిట్స్. ఫోన్ : 9505507118 [H-189514]

DISTRIBUTORS

■ ప్రభుత్వ అనుమతి DRDO సహకారంతో తయారుచేయబడిన ఆర్గానిక్ క్యారీ బ్యాగ్, కవర్స్ వ్యాపారమునకు డీలర్స్ / డిస్ట్రిబ్యూటర్లు కావలెను. తక్కువ పెట్టుబడితో, అధిక ఆదాయం. ఫోన్ : 9281159718, 9281159715 [H-189250]

FOR SALE

■ 6 లక్షల విలువగల వుడ్ వర్క్ గ్లాస్‌డోర్స్ ఫర్నీచర్, మెడికల్ షాప్‌కి సంబంధించినది అమ్మబడును. Opp. వైజయంతి థియేటర్, నాచారం, Hyd. Call: 9949673877 [H-796933]

■ రన్నింగ్‌లో ఉన్న టెంట్ హౌస్ అమ్మకమునకు కలదు సంప్రదించండి. ఫోన్ : 9014094488. [HA-10948]

HOME CARE SERVICES

■ అన్నపూర్ణ హోమ్ కేర్ వంట/ఇంటి పని, పిల్లలను వృద్ధులను, రోగులను 24 గంటలు చూసుకోవడానికి నమ్మకమైన పని వారిని మీ ఇంటి వద్దకే పంపగలము. ✆ 99481 64393 [B-190739]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11726]

SECOND SALES

■ LED TV, ఫ్రిజ్, AC, ఫర్నిచర్, ల్యాప్‌టాప్, ఫోన్, హోటల్, షాపు, ఆఫీసు, ఇంటి ఫర్నిచర్ మరియు చిలుకూరు, శంషాబాద్, బాలాపూర్, ఉప్పల్ ప్లాట్లు కొత్తపేట 2BHK ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9963873279. [HA-2804]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్, తాజ్‌మహల్ హోటల్ ప్రక్కన న్యూ బిజినెస్ మార్కెట్ ఏరియా ప్యాట్నీ బజార్‌లో, 170చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు కలవు. మొబైల్ షాప్, మీసేవ, ఐసేవ, ట్రావెల్ ఏజెన్సీ, జ్యూవలరీ షోరూం, ఆఫీసులకు అనుకూలం. ఫోన్ : 8885870000, 9849123696. [HA-11743]

WATER PLANT LEASE

■ వాటర్ ప్లాంట్ మంచి రన్నింగ్ కండిషన్ Lease /Sharing Contract / కొరకు ఇవ్వబడును, చెర్లపల్లి, చెంగిచర్ల, సొంతంగా పనిచేయువారికి మంచి అవకాశం. 9110563631, 9491309136. [H-189522]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, Thalari Nagaseshamma R/o. 5-70 Sabitha Reddy Colony, Bandlaguda Jagir, Rajendra Nagar, Ranga Reddy (D) TS-500091. Changed my name as "Vanampalli Santosh Kumari" W/o. Mr. Vanampalli Seshanna.** [HA-781271]

■ **I, Ambrut Varshni D/o. Manjunath and Sandya Born on 13/10/2001 Residing at H.No. 7-12/83 Ravindra Nagar Nacharam Hyd-76, have changed my name to addepati Amrutha Varshini D/o. Addepati Manjunath and Addepati Sandhya vide affidavit dated 19-08-2023 at Uppal Hyd.** [HA-23561]

■ **I, Sana D/o. Gurrala Mohammed Layak Ali, R/o. H.No. 2-1-3000/247, Janmabhoomi Colony, Yellamma banda, Kukatpally, Cyberabad-Medchal-500072, T.S. have changed my name as "Gurrala Mohammad Sana" for all purposes.** [HA-14706]

■ **I, Lasya Priya Sivalenka, W/o. Santosh Baggam** R/o. Villa 13, Urban Chimes Prakruthik Vihar, Yapral, Hyderabad-87, TS, I Changed my Name as Lasya Baggam. [HA-189476]

■ **I, P.No. 00235863/00235868 Sunita** Dochania D/o. Hari Kishan Agarwal H.No. 8-3-678/SRM, 303, Coral Sri Sai Ram Manor, Pragati Nagar, Yousufuguda, Hyd, TS-500045, Changed my name as "Sunita Agarwal to Sunita Dochania. [HA-788529]

■ **I, the undersigned MOHI UDDIN QUADERI,** S/o: RAHEEM UDDIN QUADERI, of my name as MOHIUDDIN QUADRI (Old Name as per my Family) have changed my name to MOHI UDDIN QUADERI (New Name as per my Passport No. S7953043) R/o.H.No. 17-2-70, Chowni Nade Ali Baig, Yakutpura, Charminar, Hyderabad, T.S. - 500 023, India and solemnly declare. [W-189144]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189473]

■ ఆదరణ ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు బెడ్ పేషెంట్స్‌కు ఆయాలు నర్సులతో 24 గం॥లు సర్వీస్ చేయబడును సింగిల్ రూమ్స్ సదుపాయం కలదు. దయానందనగర్ మల్కాజ్‌గిరి. Ph: 9347210490 [HA-189521]

■ వంట, ఇంటిపనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను, మీ ఇంటివద్దకు పంపబడును. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788353]

TOURS & TRAVELS



■ 9/9 హంపి, గోకర్ణం, శృంగేరి 10రో॥ 14/10 రామేశ్వరం, అరుణాచలం, శ్రీరంగం 23 యా॥ 10రో॥, 15/11, 8జ్యోతి॥ 5 ద్వారక॥ సముద్రంలో శివలింగాలు 17రో॥ 33యా॥, బాస్కర రావు. ఫోన్ 9848486847 [HA-11741]

■ శ్రావణమాసం 3000 స్పెషల్ ఆఫర్ Sep. 3కాశీ యా॥ 9నిద్రలు 12రో, 17యా, 18,500. Sep.25 రామేశ్వరం యాత్ర 11రో, 20యా, 18,500 భో.వ. తో మాటూర్స్, ఫోన్.9493652100, 6304230161 [HA-189283]

■ 29/9 శ్రీలంక యాత్ర 6రో॥, 29/10 రామేశ్వరం యాత్ర 10రో॥, 29/10/ సోమనాథ్, ఉజ్జయినీ యాత్ర 10రో॥, జనవరిలో పూరీ, కలకత్తా, వైద్యనాథ్ యాత్ర 8రో॥ & కాశీలో 9ని॥ యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్ : 9704841370, 9491010560 [HA-11717]

■ గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక+20 క్షేత్రాలు 10 రోజులు Sep. 5న, దసరాకు Oct. 12న రామేశ్వరం, అరుణాచలం+30 క్షేత్రాలు 10 రోజులు, లక్ష్మీటూర్స్ - 9866246466 [HA-13656]



■ ప్రముఖ దినపత్రిక లో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లాలోని మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 7799712111 [H-788944]

■ ఫ్లెక్సీ ఆపరేటర్స్ మరియు హెల్పర్స్ Only జెంట్స్ వెంటనే కావలెను. Age: 18-40 సం॥ లోపు, సికింద్రాబాద్. ఫోన్ : 9705575608, 8886024602 [H-189326]

■ ఉద్యోగాలు M/F వయస్సు 18+ ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే. సంప్ర. ఫోన్ : 9985432222 [HA-788669]

■ అమీర్‌పేటలో 80సం॥ పెద్దాయనను చూసుకోవటానికి మనిషి కావలెను. ఫ్రీ ఫుడ్ + అకామిడేషన్ + జీతం సంప్ర: ఫోన్ : 8367679977, 9848454499 [H-189582]

■ సురక్షణ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Male / Female హౌస్ కీపింగ్ వెంటనే కావలెను. సంప్రదించండి. ఫోన్ : 8121413440 [H-788301]

■ అర్జెంటుగా హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ సూరారం, కొంపల్లి ఏరియాల హాస్పిటల్ కొరకు స్త్రీలు & పురుషులు కావలెను. సంప్ర. ఫోన్ : 7675830044, 9652445415 [HA-788667]

■ 9 లేదా 24 గంటలు ఇంట్లో ఉంటూ ఇంటి పని లేదా బేబీకేర్ చేయుటకు ఏ బాదరా బందిలేని 50 సం॥ల లోపు మహిళలు కావలెను. డైరెక్టు జాబ్. ఫోన్.7801022363. [HA-788407]

■ ఇంట్లో ఉంటూ వంటపని చేయుటకు ఏ బాదరాబందీలేని ఆడ మనిషి 50 సం॥ పైబడిన వైశ్య/ బ్రాహ్మణ వంటమనిషి కావలెను. ఫోన్ : 9966157723, 9100749826 [HA-94763]

■ 24 గం. ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట & బేబీకేర్, వృద్ధులను చూసుకొనుటకు అర్జెంటుగా అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీలు కావలెను. వ. 18-45సం॥. జీతం: 15-18వేలు, రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9398165519 [HA-788579]

■ జాబ్ గ్యారంటీ 18-50సం॥ల మహిళలు, పురుషులు అర్జెంటుగా కావలెను. ఫ్రీ రూం+ భోజనం, జీతం: 25000/-వేల వరకు. ఫోన్ : 8886733005 / 008 [HA-10956]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16 వేలు, ఫోన్. 8247500952, 9515108830 [H-788526]

■ ఫొటో స్టూడియో, టైలర్స్, మగ్గం వర్క్స్ బ్యూటీ పార్లర్, కాస్మెటిక్స్, మార్కెటింగ్ స్టాఫ్, ఇంటిపని/వంటపనికి భార్యాభర్తలు, కుకింగ్ మాస్టర్స్, వెయిటర్స్ A 2 Z మ్యాన్‌పవర్ సప్లై ఫోన్.7995253361, 7995253361 [H-189387]

■ మ్యాట్రిమోనిలో టెలికాలర్ గా అనుభవం ఉన్న అమ్మాయిలు వెంటనే కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: ఎర్రగడ్డ, మోతీనగర్, Hyd. ఫోన్ : 8520829819, 7386429819 [HA-13686]

■ మియాపూర్, గచ్చిబౌలి, ఉప్పల్ నుండి హెవీబస్ డ్రైవర్లు కావలెను. 22 రోజుల డ్యూటీ. సంప్రదించు నం. ఫోన్ : 9100900009. [HA-0045]

■ హైదరాబాద్‌లో తుక్కుగూడకు డిప్లొమా/బిటెక్ /EEE,ఎలక్ట్రానిక్స్/మెకానికల్స్/ITIఫిట్టర్స్/ ఎలక్ట్రానిక్స్/ఎక్స్‌పీరియన్స్, ఫ్రెషర్స్ కావలెను. జీతం: 12500 K-20K, ఫోన్.9573491767, 9866709596. [HA-1526]

■ హయత్‌నగర్ & చంపాపేట్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉంటూ పనిచేయుటకు (ఫ్యామిలి) టీచర్స్, ట్యూటర్స్ కావలెను. జీతం+వసతి+ భోజనం. ఫోన్. 8790998430, 9000775299. [H-796937]

■ కూకట్‌పల్లి (KPHB) ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ కొరకు హౌస్ కీపింగ్ లేడీస్ అర్జెంటుగా కావలెను. 8గం. డ్యూటీ, 4 వీక్లీ ఆఫ్స్, ESI+PF+ మంచి జీతం సంప్రదించండి : 9000888154 [H-788660]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఫోన్ : 9640258899, 9640468899 [H-189323]

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-189406]

■ **Curry & Juice Point** నందు పని చేయుటకు అనుభవం ఉన్న వంట మనిషి & హెల్పర్స్ కావలెను @ గుర్రంగూడ. **Call:** శ్రీనివాస్: 8143532932 [H-796935]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-12052]

■ సైన్ బోర్డు కంపెనీకై **Laser/ CNC Router** / ఫ్లెక్సీ మెషిన్ ఆపరేటర్ కావలెను. బెస్ట్ ఐడియాస్. అంబర్ పేట్. ఫోన్ : 9963999123, 040-29887188 [HA-94661]

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్‌లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్. 9390343765 [H-189475]

■ మీరు ఉంటున్న ఏరియాలో మేము నిర్వహించే ట్రైనింగ్ సెంటర్స్‌కు మహిళ సూపర్ వైజర్స్ కావలెను &ముత్యాల దండలు అల్లుటకు మహిళలు కావలెను. ఫోన్. 9014967289, 9014239385 [H-189386]

■ హైదరాబాద్ ఏరియాలో పనిచేయడానికి హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ (లేడీస్/ జెంట్స్) జీతం : 10-15 వేలు. (చదువున్నా లేకున్నా). ఫోన్ : 8096309212 [H-788624]

■ మల్కాజ్‌గిరిలో జ్యూట్/ కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ+ నెలనెలా జీతం+ బస్‌పాస్, సంప్ర. ఫోన్ : 9949591065 [H-94587]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11727]

■ ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీ హైదరాబాద్, LB నగర్ ఆఫీస్ నందు ఉద్యోగం చేయుటకు అనుభవం గల బ్రాంచ్ మేనేజర్, టీమ్ లీడ్ మేనేజర్స్, రిలేషన్‌షిప్ మేనేజర్స్ కావలెను. అర్హత : Any Degree, Age: 25-50 సం॥ వరకు సంప్ర. 90007 57776, 91005 27776. [M-10245]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788738]

■ గుంటూరు జిల్లా, సత్తెనపల్లి దగ్గరలో 4.62 ఎకరాలలో 5000 Sftలో నిర్మించిన షెడ్లు, డెయిరీ గౌరైల పౌల్ట్రీ, ఫార్మింగ్‌కు అనువైనవి మరియు గెస్ట్‌హౌస్ అమ్మబడును. 9652335556 [G-400]

■ **Wanted Female Candidate, Fresh/Exp.** (Sales Girl / Accounting) with some basic knowledge in computer @ Ghanzi Bazar Chelapura, Sal: 13K-22K. Ph: 8302201108. [HA-29976]

■ **Req. A Reputed Real estates company** fresh / exp marketing exe's (Male/Female) Salary 15k to 50k. Sawera township pvt.ltd. Mehadipatnam. Ph: 9000004448. [HA-475]

■ **Urgent Required Sales Associates (20) Marketing Managers with Team (20) for Real Estate (Mumbai Highway) Ph: 6305729889** [H-788658]

■ **MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980.** [O-191577]

■ **Wanted Booking Executives From** Courier & Logistics Company Good Salary, Kukatpally, Miyapur, Chanda Nagar Area, Call: 9849476143. [H-796930]

■ **Wanted Pest Control Technicians** at Isnapur, Fre/Exp. Q: 10+2, Good Salary + ESI + PF, Hetero Pest Solutions, Vidya Nagar, Hyd. 9441737022, 9866371441 [H-189322]

■ **Wanted Staff to work at TRSTC Corgo Counter. Location: KPHB. Ph : 8886626608, 8886626606** [HA-4615]

FACULTY TEACHERS

■ **Wanted Teachers For Maths, English** Physics, Biology, Primary Hindi, Pre Primary Uppal, Ramnagar & Kavadiguda. Ph: 8019008009, 7288002000. [H-788403]

■ **Lady Teachers to Teach Phy, Bio, Eng, Soc, Headmaster & pet. Fluency in English & Exp is must. KPHB Colony. Ph: 9032858238** [HA-29988]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.